


www.suryaa.com

నేటి దినపత్రిక సూర్య

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు 06


### పంచాయతీ ఎన్నికల నిర్వహణ

# పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ట్రైనింగ్ నోడల్ అధికారి శంకర్ లతో కలిసి స్టేజ్ 1 రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై



ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

( మిగితా...2లో )

### ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను

# భావితరాలకు అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

2లో



---

### నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన ఉద్యమ స్ఫూర్తి

# "ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ"

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో



### ఎన్నికల విధులను

# పకడ్బందీగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
విధులు కేటాయించబడిన అధికారులు ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎం పి టి సి/ జెడ్ పి టి సి ఎన్నికల నిర్వహణలో భాగంగా రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల అయిన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుండి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అధికారులు తమకు అప్పగించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు లోబడి విధులు నిర్వర్తించాలని, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

# జెడ్.పి.టి.సి.,ఎం పి.పి.

## స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్.టి.,బి.సి.,జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగిందని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి.,ఎస్.టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 4 ఎస్.సి.,7బి.సి.,3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని



తెలిపారు. ఎం. పి. పి. కొరకు 2 ఎస్.టి.,4 ఎస్.సి., 7 బి.సి.,3 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 7 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు

# రిజర్వేషన్లు కేటాయింపు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2లో



---

### జిల్లాలో ఎం పి పి, జెడ్ పి టి సి స్థానాలకు

# రిజర్వేషన్ల కేటాయింపు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2లో



### స్థానిక సంస్థల ఎన్నికల

# రిజర్వేషన్ల ఖరారు

## - కలెక్టరేట్‌లో లక్కీ డ్రా

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లాలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల స్థానాల రిజర్వేషన్ల ఖరారుకు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, ఎం.పి.పి., ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాలకు ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.,మహిళా,జనరల్



రిజర్వేషన్లను ఖరారు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పూర్తిస్థాయి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియ జరిపామని తెలిపారు. జిల్లాలోని 18 జెడ్పీటీసీ, ఎం.పి.పి. స్థానాల రిజర్వేషన్లను 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి., ఎస్.టి. వాటాలను నిర్ణయించగా, బి.సి. రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం కేటాయించామన్నారు. మొత్తం ప్రక్రియ వీడియో రికార్డింగ్ మధ్యన, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా కొనసాగిందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డిప్యూటీ సీఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరై రిజర్వేషన్ల ఖరారును పరిశీలించారు.

సూర్య www.suryaa.com



# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను భావితరాలకు అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



దేశం కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుల జీవిత చరిత్రలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, పద్మశాలి సేవా సంఘం, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆసిఫాబాద్ జిల్లా వాసి కావడం గర్వకారణమని తెలిపారు. తెలంగాణ తొలి దశ, మలిదస ఉద్యమాలలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని, నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చూపిన పోరాట పటిమ మరువలేనిదని తెలిపారు.

ఆసిఫాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆసిఫాబాద్ నియోజకవర్గానికి తొలి శాసనసభ్యులుగా పనిచేశారని, తెలంగాణ సాధనలో ఉద్యమించారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, పద్మశాలి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు, కార్యదర్శి గడదాసు మల్లయ్య, బి. సి. సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో ఎం పి పి, జెడ్ పి టి సి స్థానాలకు

# రిజర్వేషన్ల కేటాయింపు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ఎం పి పి, జెడ్ పి టి సి స్థానాల రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్ధతిన నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిన స్థానాల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల ఎం పి పి, జెడ్ పి టి సి స్థానాలకు షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మహిళలకు స్థానాల కేటాయింపు రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్ధతిన నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ను

## ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి



అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్‌లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి,డి.శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంచనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టీ.ఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ.టీ.సీ కేంద్రాలను కలెక్టర్ గ్రంథాలయ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, గోవర్ధన్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఏ.టీ.సీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించి మాట్లాడుతూ, ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ.టీ.సీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమయంలో పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఏ.టీ.సీ సెంటర్‌కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ.టీ.సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోందని,దీని వల్ల విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్లేస్ మెంట్ ఉంటుందని, ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పన అధికారి మిల్కా , ఐటీఐ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ముత్యం రెడ్డి, ఏ.టీ.సీ కేంద్రాల ప్రిన్సిపాల్స ఇన్‌స్ట్రక్టర్లు, శిక్షణపొందుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

### నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన ఉద్యమ స్ఫూర్తి

# "ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ"

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ కొమురం భీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని, స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలివేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభం



**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందని, ఇందులో భాగంగా ఉట్నూర్ కేంద్రంలో ఆధునిక సాంకేతిక కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ క్రమంలో ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీమ్ ప్రాంగణంలో గల పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ.) ఆవరణలో 40 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఉట్నూర్ కేంద్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ప్రారంభించడం స్థానిక యువతకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతతో పోటీ పడాలని విద్యార్థులకు సూచించారు. డిగ్రీ డిప్లోమా మాత్రమే కాకుండా విజ్ఞానానికి కావలసిన ఇంజనీరింగ్ చదివేందుకు ఎ.టి.సిలో నూతన అధునాతన యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రంలో ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నట్లయితే సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ తరఫున సమకూర్చేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. 5 కోట్ల రూపాయలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ భవన నిర్మాణం పూర్తి చేయగా విద్యార్థులకు శిక్షణ సౌకర్యాలు కల్పించేందుకు కావలసిన పరికరాలు, యంత్రాలు ఇతర ఏర్పాట్లు కొరకు 35 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు కేటాయించగా టాటా టెక్నాలజీ సంస్థ వారు 2 వేల 400 కోట్ల రూపాయల కేటాయించి తెలంగాణలో నిరుద్యోగ యువతకు ఆధునిక శిక్షణ అవకాశాలు కల్పించి ఉపాధి పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆధునిక సాంకేతికతతో వృత్తి విద్యలో నైపుణ్యం సాధించి ఉపాధి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ.టి.సి. ఇన్చార్జి ప్రిన్సిపల్ రోడ్డ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీ ఎన్నికల నిర్వహణ

# పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం త్వరలో పంచాయితీ



ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నందున తదనగుణంగా ఎన్నికల నిర్వహణలో అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్టేజ్ 1 స్థాయిలో ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా అంశాలు ఉంటాయని, స్టేజ్ 2 స్థాయిలో పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు అంశాలు ఉంటాయని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల పరిశీలన, ఓట్ల లెక్కింపు అంశాలలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని, నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి అనుమానాలు, అపోహలు ఉన్నా శిక్షణ సమయంలో నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం 2వ విడత శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు

# రిజర్వేషన్లు కేటాయింపు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు పై ప్రభుత్వానికి వివరాలు సమర్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రావుతో కలిసి మంచిర్యాల డివిజన్ పరిధిలోని 9 మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎం.పి.టి.సి., సర్పంచ్ స్థానాల కొరకు ఎస్.సి., ఎస్.టి., బి.సి., జనరల్ రిజర్వేషన్లకు కేటాయింపు జరిగిందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం కేటాయింపు ప్రక్రియ చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 2 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 2 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 2 ఎస్.టి., 11 ఎస్.సి., 12 బి.సి., 5 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 11 ఎస్.టి., 4 ఎస్.సి., 9 బి.సి., 6 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 4 ఎస్.టి., 3 ఎస్.సి., 3 బి.సి., 2 జనరల్ స్థానాలు, జైపూర్ మండలంలో 1 ఎస్.టి., 8 ఎస్.సి., 8 బి.సి., 3 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 9 ఎస్.టి., 6 ఎస్.సి., 10 బి.సి., 4 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 3 ఎస్.టి., 12 ఎస్.సి., 12 బి.సి., 4 జనరల్ స్థానాలు, లక్సెట్టిపేట మండలంలో 2 ఎస్.టి., 4 ఎస్.సి., 7 బి.సి., 5 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 2 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం.పి.టి.సి. స్థానాల కేటాయింపులో భీమారం మండలంలో 1 ఎస్.టి., 1 ఎస్.సి., 2 బి.సి., 1 జనరల్ స్థానాలు, చెన్నూరు మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు, దండేపల్లి మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 6 బి.సి., 4 జనరల్ స్థానాలు, హాజీపూర్ మండలంలో 1 ఎస్.టి., 2 ఎస్.సి., 3 బి.సి. స్థానాలు, జైపూర్ మండలంలో 4 ఎస్.సి., 4 బి.సి., 2 జనరల్ స్థానాలు, జన్నారం మండలంలో 2 ఎస్.టి., 4 ఎస్.సి., 6 బి.సి., 3 జనరల్ స్థానాలు, కోటపల్లి మండలంలో 1 ఎస్.టి., 3 ఎస్.సి., 4 బి.సి., 1 జనరల్ స్థానాలు, లక్సెట్టిపేట మండలంలో 2 ఎస్.సి., 3 బి.సి., 3 జనరల్ స్థానాలు, మందమర్రి మండలంలో 1 ఎస్.టి., 1 ఎస్.సి., 2 బి.సి., 1 జనరల్ స్థానాలు కేటాయించడం జరిగిందని, నిబంధనల ప్రకారం మహిళలకు స్థానాలు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొమరంభీం జన్మస్థలం రౌట సంకేపల్లి అభివృద్ధికి కృషి చేస్తా ఆత్రం సుగుణక్క

## కొమరంభీం, ఎడ్ల కొండల్ వారసులను సన్మానించిన అత్రం సుగుణక్క

**ఉట్నూర్, సూర్య మేజర్ న్యూస్:**

కొమరంభీం జన్మస్థలం రౌట సంకేపల్లి గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కొమరంభీం, వారి ప్రధాన అనుచరుడు ఎడ్ల కొండల్ వారసులు సుగుణక్కను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జల్, జంగల్, జమీన్ కోసం నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన కొమరంభీం, ఎడ్ల కొండల్ జయంతి కార్యక్రమాలను జన్మ స్థలంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చొరవ తీసుకోవాలని వారు కోరారు. అదేవిధంగా వారి వారసులను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని, జన్మస్థలం రౌట సంకేపల్లి గ్రామాన్ని



అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొమరంభీం, ఎడ్ల కొండల్ వారసులను సుగుణక్క శాలువాలతో సన్మానించారు. అనంతరం సుగుణక్క మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన కొమరంభీం, ఎడ్ల కొండల్ జ్ఞాపకం చిరస్థాయిగా నిలిచేలా కాంగ్రెస్ పార్టీ తరపున కృషి చేస్తాను. వారసుల సంక్షేమం, రౌట సంకేపల్లి గ్రామాభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేలా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి సీతక్క దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురిసెంగ మూతిరాం, సహకటి దశరథ్, మడావి గుణవంత్ రావు, కుమ్రం రాము, కుమ్రం వెంకటేష్, ఎడ్ల బక్కయ్య, కుమరం అంబారావు, కుమ్రం సీతారాం, కోరింగ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## తప్పు ఎవరిది ?

**ఖానాపూర్ టౌన్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సదర్ మార్ట్ కెనాల్ షట్టర్ గేట్ ఊడిపోయిన విషయం అందరికీ తెలిసిందే. ఈ ఘటనలో తప్పు ఎవరిది.



తుప్పు పట్టిన గేట్లను తొలగించి, కొత్త గేట్లు బిగించలేని అదికారులదా లేక సదర్ మార్ట్ గురించి పట్టించుకోని ప్రజాప్రతినిధులదా అని ప్రజలు అంటున్నారు. షట్టర్ గేట్లు చెడిపోయినవి అని తెలిసి కూడా పై అధికారులకు తెలియపరచని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, తుప్పు పట్టిన షట్టర్ గేట్లను తొలగించి, కొత్త గేట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### కాంట్రాక్ట్ కార్మికులకు సిఆర్ఆర్ కంపెనీ

## వేతనాలు వెంటనే చెల్లించాలి

### - శ్రీరాంపూర్ ఏరియా జిఎం శ్రీనివాస్ కు వినతి పత్రం

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

బిజెపి శ్రీరాంపూర్ జోన్ అధ్యక్షులు సత్రం రమేష్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో సిఆర్ఆర్ కంపెనీలో పనిచేస్తున్న 690 మంది కాంట్రాక్ట్ కార్మికులకు గత మూడు నెలల నుండి సిఆర్ఆర్ కంపెనీ వారికి వేతనాలు చెల్లించడం లేదు. సింగరేణి యాజమాన్యం జోక్యం చేసుకొని సిఆర్ఆర్



కంపెనీ వద్ద నుండి కాంట్రాక్టు కార్మికులకు దసరా పండుగ సందర్భంగా వెంటనే చెల్లించాలని శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పండుగ అడ్వాన్స్ క్రింద కాంట్రాక్ట్ కార్మికులు 5500/ రూపాయలు వెంటనే చెల్లించాలని జిఎం దృష్టికి పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి కాంట్రాక్టు కార్మికుల అకౌంట్ లోకి జమ చేస్తాను అని హామీ ఇచ్చారు. సిఆర్ఆర్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి జీతాలు ఇవ్వకపోవడం వల్ల మా కుటుంబాలు ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది, పిల్లలకు సరియైన విద్య, వైద్యం సదుపాయం కల్పించడంలో బాగా ఇబ్బందిగా ఉందని కాంట్రాక్టు కార్మికులు తెలియ చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పద్దతినేని కమలాకర్ రావు, నస్పూర్ జోన్ అధ్యక్షులు కుర్ర చక్రవర్తి, శ్రీరాంపూర్ జోన్ ప్రధాన కార్యదర్శి బద్రి శ్రీకాంత్, కట్కూరి తిరుపతి, అగ్గు మల్లేష్ భీమిని కుమార్, నారగోని సతీష్ గౌడ్, జెట్టి సత్యనారాయణ, కిరణ్, జెట్టి రమేష్, పెద్దపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

### పోషణ మాసోత్సవంలో భాగంగా

## మెగా వెద్య శిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### - మహిళలను ఆరోగ్యవంతులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

మహిళలను ఆరోగ్యవంతులుగా తీర్చి దిద్దేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన మేఘా వైద్య శిభిరాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ అనిత తో కలిసి



ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు మహిళల్లో ఎక్కువమంది రక్త హీనత తో భాదపడేవారు ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళల్లో నెలకొన్న అన్నిరకాల వ్యాదులకు ఈ వైద్య శిభిరంలో వైద్య చికిత్సలు అందిస్తారని, మహిళలు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రక్త హీనత తో బాధపడుతున్న మహిళలు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకొని ఆరోగ్యవంతులుగా తయారు కావాలన్నారు. ఈ సందర్బంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత మాట్లాడుతూ ఈ వైద్య శిభిరం అక్టోబర్ 2 వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్, కాంగ్రెస్ టౌన్ ప్రసిడెంట్ ముచర్ల మల్లయ్య, జిల్లా సీనియర్ నాయకుడు మునిమంద రమేష్, బెల్లంపల్లి డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా వైద్య విధాన పరిషత్ కో ఆర్డీ నేటర్ డాక్టర్ కొటేశ్వర్లు, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరేంటెండెంట్ డాక్టర్ జీడి రవికుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, డీపీవో ప్రశాంతి, వైద్యులు ఇవాంజలి, శబ్బీర్ అహ్మద్, సుచరిత, పద్మ, కిరణ్ కుమారి, కృపా బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా బాపూజీ జయంతి వేడుకలు

**ఆదిలాబాద్ , సూర్య మేజర్ న్యూస్:**

కొండా లక్ష్మణ్ బాపు జీ జయంతి ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రం లోని కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన వారిలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్శ్యామలాదేవి, ప్రజాప్రతినిధులతో పాటు పద్మ శాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూజీ సేవలను కొనియాడుతూ, ఉమ్మడి ఆదిలాబాద్ వాసి కావడం జిల్లా కే గర్వ కారణమన్నారు.



### అభయ కనకదుర్గ మండపంలో

## ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 26, సూర్య మేజర్ న్యూస్**

శ్రీ దుర్గా నవరాత్రి మహోత్సవంలో భాగంగా అభయ కనకదుర్గ మండపంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది, ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్ల రాజు పాల్గొనడం జరిగింది. కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభయ కనకదుర్గ మండలి కమిటీ సభ్యులు మారపల్లి రాజయ్య, రేణిగుంట్ల పోచయ్య, మాణిక్యాల మల్లేష్, తుంగ వెంకటేష్, రేణిగుంట్ల కొమురయ్య, రేణిగుంట్ల చంద్రయ్య, కన్నూరి బానేష్, ఆరెంధ సతీష్, యూత్ సభ్యులు మారపల్లి సాయికుమార్ ,రేణిగుంట్ల అఖిల్ రేణిగుంట్ల తేజ, రేణిగుంట్ల సుప్రీం, అరేంద శేషు, కవ్వంపల్లి ప్రవీణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### హిందూ కోడ్ బిల్లు నిరాకరణ

## ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ

### సెప్టెంబర్ 27 చరిత్రలో చీకటి

### అధ్యాయం : దళిత నాయకులు



**వాంకిడి సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**

వాంకిడి: దేశానికి సమానత్వం, మహిళా హక్కులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం డా.బి.ఆర్.అంబేద్కర్ తీసుకొచ్చిన హిందూ కోడ్ బిల్లును కాంగ్రెస్ అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి గట్టి దెబ్బ అని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో జరిగిన హిందూ కోడ్ బిల్లు వ్యతిరేక దినోత్సవంలో ఆయన మాట్లాడారు. స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ సమాన వారసత్వ హక్కులు, మహిళలకు విడాకుల హక్కులు, ఆస్తిపై సమాన హక్కులు కల్పించే విప్లవాత్మక చట్టాలను ప్రవేశపెట్టారని తెలిపారు. అందులో కీలకమైన హిందూ కోడ్ బిల్లును కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానకరమని పేర్కొన్నారు. డా.అంబేద్కర్ చేసిన సామాజిక సంస్కరణలను అడ్డుకోవడానికి అప్పటి అధికార పార్టీ కుట్రలు పన్నిందని విమర్శించారు. అదే విధంగా ఒబిసి లకు రిజర్వేషన్లు కల్పించేందుకు అంబేద్కర్ నిరంతరం పోరాడినా, కాంగ్రెస్ నాయకత్వం దానిని కూడా అడ్డుకుందని కోండా లక్ష్మణ్ బాపూజీ సేవ సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గాదె అవినాష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, నాయకులు ఉప్రే రోషన్, దుర్గం మనోజ్, చునార్కర్ విఠల్, నాగసేన్, ప్రతాప్, రమేష్, జాడే పాండు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయం ను ప్రారంభించిన

### - ఏంఎల్‌సి దండే విఠల్

**కౌటాల 27 సెప్టెంబర్ సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని సదాశివపేట్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. ఆదిలాబాద్ జిల్లా మాజీ చైర్మన్ సిడం గణపతి పాల్గొన్నారు. పార్టీ బలో పేతానికి ఈ కార్యాలయం కేంద్ర బిందువుగా మారుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌటల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, నయీం, గట్టయ్య, గంగారాం అభిమానులు చింతల మానేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జైపూర్ పవర్ ప్లాంట్‌లో మెగా బ్లడ్ డొనేషన్ శిబిరం

**జైపూర్, సెప్టెంబర్ 27: సూర్య మేజర్ న్యూస్:**

అక్టోబర్ 1న జాతీయ రక్తదాన దినోత్సవంను పురస్కరించుకొని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో శనివారం మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఐయస్ఎఫ్ అధికారులు కమాండెంట్ చంచల్ సర్కార్, అసిస్టెంట్ సుధీష్ జాకర్, ఇన్స్పెక్టర్ బాలసుబ్రహ్మణ్యం, దివార్ ఎయస్ గార్లతో పాటు సింగరేణి పవర్ ప్లాంట్ అధికారులు సమన్వయంతో నిర్వహించారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌కు అందజేశారు. ఈ రక్తాన్ని ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న థలసేమియా పిల్లలకు ఉచితంగా అందజేయబడుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ యంసి మెంబర్ కాసర్ల శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సురేష్, శిరీష, హరీష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన న వ ం ు దా య ం ు ం ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా కలెక్టర్ సతీమణి స్వస్తిక, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు.%ఎ%ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు. మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చేయూత పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులు, మహిళ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలతో కలిసి నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి. - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్ సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పదోన్నతుల పర్వం మొదలవగా , శనివారం రోజున ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ లకు ఏఎస్ఐలుగా పదోన్నతి



లభించిందని పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతావని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అన్నారు.. మొదటగా పదోన్నతి పొందిన ఏఎస్ఐలు బి రవీందర్ రెడ్డి,జె భూమన్నలు, జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి ధన్యవాదాలు తెలియజేశారు.తదుపరి జిల్లా ఎస్పీ వారికి అభినందనలు తెలియజేసి వారి భుజాలపై పదోన్నతి చిహ్నం స్టార్‌ను అలంకరించడం జరిగింది.ఇరువురు అధికారులు ఆదిలాబాద్ జిల్లాకు కేటాయించడం జరిగిందని తదుపరి పోస్టింగులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన బి రవీందర్ ఇదివరకే ఇచ్చోడ పోలీస్ స్టేషన్లో కోర్టు డ్యూటీ విధులు నిర్వర్తిస్తుండగా,జే భూమన్న బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తించడం జరుగుతుంది,వారికి ఇప్పుడు నూతన పోస్టింగ్లు ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు,పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాదేవికి 108 రకాల ప్రసాదాలతో పూజ నిర్వహణ

**కడెం, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున



మండపం వద్ద 108 రకాల ప్రసాదాలతో అమ్మవారికి నైవేద్యాన్ని అందించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ నవరాత్రుల సమయంలో అమ్మవారిని సంతృప్తి పరచడానికి, ఆమె ఆశీర్వాదాలు పొందడానికి ఈ రకమైన పూజ చేస్తామని, 108 సంఖ్యకు హిందూ సంప్రదాయంలో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది అని, ఇది దుర్గాదేవి యొక్క సంక్లిష్ట స్వభావాన్ని, అనేక లక్షణాలను సూచిస్తుంది అని అన్నారు. అనంతరం దుర్గాదేవి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో మహిళలు , యువకులు, నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు ఖరారు

**కాసిపేట, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని సర్పంచులు,ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేశారు. మండలంలో తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు ఉండగా మద్దిమాడ – బిసి (మహిళ), మల్కెపల్లి – అన్ రిజర్వ్, కోమటిచేను – ఎస్సి, పెద్దనపల్లి – ఎస్టీ , ధర్మారావు పేట – ఎస్టీ, దేవాపూర్ – 1 బిసి, ముత్యంపల్లి – ఎస్టీ (మహిళ ),కాసిపేట – బీసీ (మహిళ), దేవాపూర్ – 2 బిసి లుగా రిజర్వేషన్ ఖరారు అయ్యాయి. మండలంలో 22 సర్పంచ్ స్థానాలు ఉండగా దాంట్లో బుగ్గగూడ,చిన్న ధర్మారం, ధర్మారావుపేట్, గట్రావుపల్లి, మద్దిమాడ, మామిడిగూడ, ముత్యంపల్లి, సోమగూడెం (కె) స్థానాలకు ఎస్ టి (మహిళ), దేవాపూర్, కాసిపేట్, లంబడితండా (డి), లంబడితండ (కె), మల్కాపెల్లి, రొట్టెపల్లి, సోనాపూర్, తాటిగూడ, వెంకటాపూర్ స్థానాలకు ఎస్టీ, కోమటి చేను స్థానానికి బీసీ (మహిళ ), కొండాపూర్ స్థానానికి అన్ రిజర్వ్, కోనూరు,పల్లెంగూడా స్థానాలకు బిసి, పెద్దనపల్లి స్థానానికి ఎస్సీ రిజర్వేషన్లుగా ఖరారు అయ్యాయి.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 24, 25వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం శనివారం రడగంబాల బస్తీ, అంబేద్కర్ విగ్రహం వద్ద మధ్యాహ్నం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



గడ్డం వినోద్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఉత్తర్వులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,టౌన్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, నాయకులు కంకటి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రోడ్డ శారద,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

### - మహనీయుని చేసిన సేవలను కొనియాడిన అదనపు ఎస్పి

**ఆదిలాబాద్,సెప్టెంబర్27, సూర్య మేజర్ న్యూస్**




తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించిన ఉమ్మడి ఆదిలాబాద్ కు చెందిన దివంగత నేత మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు పాల్గొని మహనీయుని చిత్రపటానికి పూలతో నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన వారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు దేశ స్వాతంత్ర ఉద్యమంలోనూ పాల్గొని అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని దశల ఉద్యమాలలోను స్ఫూర్తిగా నిలిచారని అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు సిహెచ్ నాగేందర్, కమతం ఇంద్రవర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి, డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, పోలీసు ముఖ్య కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సులోచన,సంజీవ్ కుమార్, సీసీ కొండరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంచార చేపల విక్రయ వాహన ప్రారంభం

**కాసిపేట, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం సంచార చేపల విక్రయ వాహనాన్ని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే వినోద్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. కాసిపేట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన ముద్దం రాధ కు పది లక్షల వాహనం మంజూరు కాగా, ఆరు లక్షల సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని, ప్రజలకు రుచికరమైన చేపల వంటకాలను అందించాలని వారు సూచించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ కిషన్, డిపిఎం రాజుబాయి, దినేష్ సీసీ, మత్స్య శాఖ అధికారులు , ఎపియం రాజ్ కుమార్, సిసి లు , మండల సమాఖ్య ప్రతినిధులు, జీవనజ్యోతి గ్రామ సంఘం ప్రతినిధులు సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**నిర్మల్,సెప్టెంబర్27,సూర్య మేజర్ న్యూస్ :**

కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం



వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవాడు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ఎస్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**జన్నారం, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :** ఏఆర్ఎస్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో శనివారం జన్నారం మండల కేంద్రంలో కళాశాల విద్యార్థులు ఘనంగా బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. రకరకాల పూలతో తయారుచేసిన బతుకమ్మలను చూసి విద్యార్థులను ఎస్సై గొల్లపల్లి అనూష అభినందించారు. ఆడపడుచులకు ఆరాధ్య దైవమైన బతుకమ్మ వేడుకలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవడం సంతోషకరమని అనుష అన్నారు. ప్రజలను ఆకర్షించుకునే విధంగా తయారుచేసిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను విద్యార్థులకు ఎస్ఐ అనూష చేతుల మీదుగా అందజేశారు. ఈ వేడుకల్లో కళాశాల కరస్పాండెంట్ ముత్యం సతీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఇసాక్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్ తదితరులు ఉన్నారు.



# అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు అనుగుణంగా అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :** నేటి పోటీ ప్రపంచంలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో సాంకేతికతకు అనుగుణంగా వృత్తి విద్య కోర్సులు అందించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 65 అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించారు.ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వై. రమేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంచిర్యాల, నస్పూర్, జన్నారం, మందమర్రి ప్రాంతాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులోని సీట్లను 100 శాతం అడ్మిషన్లు పూర్తి చేసి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో రోబోట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇతర సాంకేతిక రంగాలకు సంబంధించి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని, ఈ క్రమంలో రానున్న కాలానికి అనుగుణంగా వృత్తి విద్య కోర్సులను అందించి యువతకు ఉపాధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన మ్యాన్ పవర్ పెంపొందించడం జరుగుతుందని, అభ్యర్థులకు నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఐ.టి.ఐ., డిప్లొమా కోర్సులను అధునాతనంగా అభివృద్ధి చేసి అందించడం జరుగుతుందని,2047 నాటికి దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలబెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సర్వీస్ సెక్టార్, ప్రొడక్టివిటీ, ఉద్యోగాలు, ఉపాధి దిశగా ఇంజనీరింగ్, టెక్నికల్ సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రజా ప్రయోజనాల కోసం అవసరమైన సేవలు అందించేందుకు అధునాతన సాంకేతికతతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంపాదిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం "బతుకమ్మ" - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :** ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం, తెలంగాణలో ఆడపడుచుల పండగ బతుకమ్మ వేడుక అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు.



శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి ప్రకృతిని దేవతగా కొలిచే తెలంగాణ మహిళల సాంస్కృతిక పండుగ వేడుక అని అన్నారు. తెలంగాణలో ఆడపడుచులకు ఎంతో గౌరవం ఉంటుందని, మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ సంబరాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా అనేక చేయుట పథకాల ద్వారా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు, కలెక్టరేట్ లోని మహిళా ఉద్యోగులు, మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొని నృత్యం చేసి అందరిలో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, సంబంధిత శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నిబద్ధతకు మారు పేరు కొండా లక్ష్మణ్ బాపూజీ

**వాంకిడి సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహానేత, బహుజన హక్కుల కోసం



జీవితాంతం పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు శనివారం వాంకిడి జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. 1915 సెప్టెంబర్ 27న వాంకిడి గ్రామంలో జన్మించిన బాపూజీ తెలంగాణ ఉద్యమం, బడుగు బలహీన వర్గాల హక్కుల సాధనలో ఆదర్శంగా నిలిచారని వ్యాపారవేత్త, కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ గాదె అవినాష్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మండల అధ్యక్షులు దుర్గ దుర్గాజీలు గుర్తుచేశారు. అనంతరం బాపూజీ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు సమర్పించారు.ఈ సందర్భంగా గాదె అవినాష్ మాట్లాడుతూ, బాపూజీ లాంటి మహానేత సేవలు కొత్త తరాలకు స్ఫూర్తిదాయకమని, సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 2010 నుండి మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. బాపూజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేశారు.

### అంబేద్కర్ సంఘం నాయకుల సన్మానం

కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే లను సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ తరపున సన్మానించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మాధవి దౌలత్, కార్యదర్శి పసుపునూరి చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ మాధవి రామచందర్, భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు దుర్గం దీపక్, కార్యదర్శి రెంటికి ప్రతాప్, విఠల్, నాగసేన్ ఉప్రే, రమేష్ డోంగ్రే, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన వివేకానంద యూత్ సభ్యులు

**బోథ్, సెప్టెంబర్ 27. సూర్య మేజర్ న్యూస్:** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం లోని పొచ్చేర క్రాస్ రోడ్డు నుండి సోనాల మండల కేంద్రం మీదుగా మహారాష్ట్ర



వైపుకు వెళ్లే అంతరాష్ట్ర రహదారిపై కనుగుట్ట, కౌట బి గ్రామాల సమీపంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ అంతరాష్ట్ర మార్గం గుండా నిత్యం వందలాది వాహనాలు తమ రాకపోకలను కొనసాగిస్తుంటాయి. ఈ గుంతల కారణంగా ఇప్పటికే ఈ మార్గంలో పదుల సంఖ్యలో వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలయ్యారు. గుంతలను తప్పించే క్రమంలో కొందరు, గుంతలు ఏర్పడక మరికొందరు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతల కారణంగా ఇటీవలే ఓ ప్రైవేట్ బస్ బోల్తా పడింది. గుంతల కారణంగా మరిన్ని ప్రమాదాలు జరగకుడదనే సదుద్దేశంతో సామాజిక బాధ్యతగా కౌట బి గ్రామానికి చెందిన వివేకానంద యూత్ సభ్యులు శనివారం గుంతలను పూడ్చివేశారు. వివేకానంద యూత్ సభ్యులు చేసిన ఈ సామాజిక కార్యక్రమం పట్ల ఈ మార్గం గుండా రాకపోకలను కొనసాగించే వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు ప్రారంభం

**పెంబి, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**

మారుమూల గిరిజల గ్రామాల ప్రజలందరికి అందుబాటులోకి బి ఎస్ఎన్ యల్ 4జి సేవలు అందిస్తామని బిఎస్ఎన్ఎల్ డిజి ఎం.జగ్ రామ్ అన్నారు. శనివారం పెంబి మండలంలోని లోతుర్య తండా లో నూతనంగా ఏర్పాటు చేసిన బిఎస్ఎన్ఎల్ టవర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలందరి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అందుబాటులో తీసుకోని రావడమే కేంద్ర ప్రభుత్వం ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రమేష్ రావ్, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రాజన్న,ఏఈ శ్రీనివాస్,ఏజియమ్ రామ్ సుధీర్,శర్మన్,బాబు రావ్, జెస్సి గ్రేస్,ఎస్ డిఈ రమ్య జ్యోతి, అవినాష్ రెడ్డి, ప్రమోద్, జె టి ఓ సతీష్, చంటి, మహేందర్, గ్రామస్తులు రూప్ సింగ్, రెడ్డి, సుధాకర్, ప్రకాశ తదితరులు ఉన్నారు.



## భక్తి శ్రద్దలతో దూర్గ దేవి నవరాత్రి ఉత్సవాలు

**పెంబి, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలోని కొత్తగూడెంలో దూర్గ దేవి నవరాత్రులు



అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.శనివారం మండపం వద్ద అన్నదానం, కుంకుమర్చన పూజలను భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. అన్ని కులాలను కలుపుకొని, బేధాలు లేకుండా దుర్గా దేవి నవరాత్రులు నిర్వహించడంతో కొత్తగూడెం వాసులు పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో బింగి రవి, సతీష్, జోగు రమేష్, సురేందర్, దేశారాజు నారాయణ, వేణు, శ్రీనివాస్, జోగు రాకేష్, రాజశేఖర్, శైలందర్, శశి, గిరి, రాజు,మహిళలు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**పెంబి, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పెంబి ఎస్సై ఎం. హనుమండ్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొత్తగూడెం దుర్గా దేవి మండపం వద్ద మహిళలకు సైబర్ నేరాలపై, మహిళల రక్షణ పై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుకు ఎలాంటి వివరాలు తెలుపరాదని అన్నారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కీర్తి చక్ర జాతీయస్థాయి పురస్కార గ్రహీతకు ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం భోసి గ్రామానికి చెందిన సమాజ సేవకుడు,తానూర్ మాజీ జెడ్పిటిసి,అన్నభావు సాటే క్రాంతి సేన రాష్ట్ర అధ్యక్షులు ఉత్తం బాలేరావు వారి సామాజిక సేవలను గుర్తించి ఆర్యాణి సకల కళా వేదిక వారు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో " కీర్తి చక్ర" జాతీయస్థాయి పురస్కారం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయనను ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారీ విఠల్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్,వైస్ చైర్మన్ ఫారుఖ్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సాగరబాయి రాజన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూమన్న,కుబీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాథోడ్ అరుణ్ కుమార్,మాజీ సర్పంచ్ గణేశ్ పాటిల్,భైంసా మండల కోఆప్షన్ మెంబర్ సింధే గజానన్ పటేల్,భైంసా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలింకర్ గంగాధర్,రిటైర్డ్ ఉపాధ్యాయులు శంకర్,భోసి వీడీసీ ఉపాధ్యక్షులు మాముల్ వార్ గంగాధర్,భోసి గణేష్ కమిటీ ఉపాధ్యక్షులు కర్జల పెద్ద నరసయ్య,టక్కన్ హన్మాండ్లు,నాగేష్,విడిసి సభ్యులు సల్ల రాజన్న,లోస్రం ముత్యం,నర్సింలు కాంబ్లే,జయ ప్రకాష్,ఎమ్మాయి నాగప్ప,గాడే లచ్చారాం,బ్యాగల్ రఘునాథ్,నీలపు నర్సయ్య,సబ్బన్ రఘునాథ్,బుట్టి శ్రీనివాస్,దివిసి నర్సింలు,ధర్బస్త్ వార్ పెంటు,తదితరులు ఉన్నారు.



సూర్య www.suryaa.com
ఆదివారం 28 సెప్టెంబర్ 2025

## ఎంబిబిఎస్ సాధించిన సార్థక్

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణానికి చెందిన పడాల ప్రభాకర్ దీప్తి దంపతుల కుమారుడు సార్థక్ జాతీయస్థాయి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి కరీంనగర్ చెలిమెడ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించినాడు. ఎంబిబిఎస్ సీ సాధించిన సార్థక్ ను పలువురు అభినందించినారు.

## రోడ్లన్నీ గుంతలమయం - ప్రయాణం ప్రాణ సంకటం

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో రోడ్లు గుంతల మయం కావడంతో, ఆ దారుల గుండా ప్రయాణం చేయాలంటే ప్రయాణం



ప్రాణ సంకటంగా మారిందని ప్రజలు భయపడుతున్నారు. నిర్మల్ ఖానాపూర్ ప్రధాన రోడ్డు పై ప్రతిరోజు వేల సంఖ్యలో వాహనాలు వెళుతూ ఉంటాయి. ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చక పోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. లోతైన గుంతల ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ప్రజలు అంటున్నారు. అలాగే పట్టణంలోని పలు వీధులలో, మండలంలోని పలు గ్రామాలలో గుంతలు ఏర్పడటంతో ఆ దారుల గుండా ప్రతిరోజు ప్రయాణించే వారికి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే పట్టణంలో, మండలంలోని పలు గ్రామాలలో ఏర్పడిన గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

### ఏటీసీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ఏటీసీని యువత సద్వినియోగం చేసుకోవాలి

### - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

ఏటీసీని యువత సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. శనివారం జన్నారం మండలం కిష్టాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక కేంద్రం (ఏటీసీ) ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధునాతన సాంకేతిక కేంద్రాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం టాటా కంపెనీ సౌజన్యంతో ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. ఏటీసీలో శిక్షణ పొందే యువతకు ప్రభుత్వం నెలకు



?2,000 స్కాలర్షిప్ అందిస్తుందని అన్నారు. డిగ్రీ, పీజీల వెంట పడకుండా యువత ఏటీసీలో చేరితే భవిష్యత్తులో ఎన్నో ఉన్నత అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య, తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ బండి రాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం సతీష్, పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్ , ముత్యం రాజన్న, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, పార్టీ నాయకులు, ఐటిఐ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా చండీయాగం

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

దేవి శరన్నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శనివారం పాత మంచిర్యాల రామలింగేశ్వర ఆలయంలో మహా చండీయాగం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు బుడి అరుణ్ శర్మ ఆధ్వర్యంలో 40మంది వేదబ్రాహ్మణులు 27 హెూమ గుండాలలో యాగాన్ని 108జంటలతో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రామాలయం శివాలయం ఆలయ కమిటీ యాగ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వర్ష ప్రభావంతో ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. మాహ చండీయాగంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భవానీలు, గ్రామ పెద్దలు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పూజ అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.



## శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఆకస్మికంగా శనివారం సందర్శించి పోలీస్ స్టేషన్‌లోని రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్ వ్యక్తుల మీద నిఘా మరింత శ్రద్ధ ఉంచి చట్ట విరుద్ధంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలి అని సూచించారు. దసరా, దుర్గా మాత నవరాత్రి పండుగల సందర్భంగా పోలీసు స్టేషన్ సిబ్బంది అన్ని వేళ్లలో పెట్రోలింగ్ పక్కగా నిర్వహించాలని తెలిపినారు. మొదటగా పోలీస్ స్టేషన్ వచ్చిన డిసిపి శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్, ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బందిని పోలీస్ స్టేషన్ వివరాలు అడిగి పరిసరాలను పరిశీలించి రిసెప్షన్ సెంటర్‌ను సందర్శించి రిసెప్షన్ డ్యూటీలు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందితో మాట్లాడి




బాధితులు వచ్చినప్పుడు ఏ విధంగా వారిని రిసీవ్ చేసుకుంటున్నారు వారి సమస్యలు ఏ విధంగా తెలుసుకుంటున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని క్రైమ్, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, సిసి కెమెరాలను పని తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి వారి విధులకు సంబంధించిన సూచనలు చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం, బాధితుల ఫిర్యాదు పై సత్వరం స్పందించి సేవలు అందించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిసరాల శుభ్రత, స్టేషన్ రికార్డులు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది చేయవలసిన పనులు, పెట్రోలింగ్ పై పలు సూచనలు చేశారు.




## బెల్లంపల్లి పట్టణంలో రావణాసుర వదను నిలిపివేయాలి

### - ఎమ్మెల్యే వినోద్ కు వినతి పత్రం ఇచ్చిన

## ఉమ్మడి దళిత సంఘాల నాయకులు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న రావణాసుర వదను ఆపాలని అది కేవలం బిజెపి ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ అయిన హిందూ



ఉత్సవ కమిటీ పేర్లతో వ్యాపారుల దగ్గర, రాజకీయ నాయకుల దగ్గర అక్రమ వసూల్లకు పాల్పడుతున్నారు. మూల వాసి ద్రావిడ రాజ్యాల చక్రవర్తి దశగ్రీవుడు లంకేశ్వరుడుని రావణ దహనాన్ని చేస్తూ పైశాచికానందం పొందుతూ మా ఆత్మగౌరవం దెబ్బతీస్తున్నారు వాయు కాలుష్యము ధ్వని కాలుష్యము వలన ప్రజారోగ్యము దెబ్బతింటుందని పేర్కొన్నారు. ప్రతి పండగలు మతసామరస్యంతో ఎలాంటి విభేదాలు లేకుండా అన్నదమ్ముల్లాగా జరుపుకోవాలని పాలపిట్టను చూసి జమ్మి చెట్టుకు మొక్కి అలై బలై తీసుకునే సాంప్రదాయాలను పాటించాలని, ఇట్టి రావణాసుర వధకు అనుమతులు ఇవ్వ వద్దని ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చిన ఉమ్మడి దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, ముఖ్య సలహాదారులు ఉంద్రాల్ల మల్లయ్య, బత్తుల రాజలింగు, ఉపాధ్యక్షులు ఆకునూరి రాజకుమార్, కామెర దుర్గయ్య, కారెంగుల మల్లేష్, అంగూరి సుభాష్, కార్యదర్శులు ఏలుక ఆకాష్, కాలేపల్లి నవీన్, గౌరవ సభ్యులు పట్నం చక్రధర్, పాముల రాజలింగు, నంది కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### పూర్తి స్థాయిలో సర్వే చేయాలని

## తహసిల్దార్ కు వినతి పత్రం

**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

418 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న వారి వద్ద నుండి సెల్ఫ్ అఫిడవిట్ తీసుకొని, సమగ్ర కుటుంబ సర్వే ఆధార్ కార్డుల ద్వారా చేయాలని ఖానాపూర్ తహసిల్దార్ సుజాతకు వినతి పత్రం సమర్పించినారు. డబుల్ బెడ్ రూం లలో ఉన్న ఇతర ప్రాంతాల వారిని తక్షణమే తొలగించాలని, 165 ఇండ్ల సర్వే కూడా తప్పులు జరిగినాయని, సమగ్ర సర్వే చేసి అనర్హులను తొలగించి, అర్హులకు ఇండ్లు కేటాయించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పసుల వెంకన్న, ఐఎఫ్టి యు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ నాయకులు జాఫర్, మజీత్ ఖాన్, శాదుల్ల, సురేష్, గౌస్,రాధా, కల్పన, కమల, పద్మ, విజయ తదితరులున్నారు.



## దసరా సెలవును వెంటనే మార్పు చేయాలి

### - హెచ్ఎంఎస్ డిమాండ్

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

సింగరేణి యాజమాన్యం దసరా సెలవును అక్టోబర్ రెండవ తేదీన కాకుండా మరొక రోజు మార్పు చేయాలని హెచ్ఎంఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికే ఈ విషయంపై సింగరేణి వ్యాప్తంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో అధికారులకు మెమోరాండం ద్వారా తెలియజేసినప్పటికీ యాజమాన్యం



నిర్లక్ష్యం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. గాంధీ జయంతి, దసరా పండుగ ఒకేరోజు రావడం వల్ల కార్మికులు దసరా పండుగను సంతోషంగా జరుపు కోలేని పరిస్థితి ఉంది. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు దసరా పండుగను మార్పు చేసే విషయంలో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు. ఈ విషయంలో రెండు సంఘాలు విఫలం చెందాయి. దేశంలోని ఇతర బొగ్గు సంస్థలలో దసరా సెలవులు మార్పు చేసిన విషయాన్ని గమనించాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా యాజమాన్యం దసరా సెలవులు అక్టోబర్ మూడవ తేదీన జరుపుకునే విధంగా వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో సింగరేణి యాజమాన్యం గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, ఏరియా బ్రాంచ్ కార్యదర్శి పొనగంటి అశోక్ కుమార్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ దుర్గం లక్ష్మణ్, సహాయ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, ఫిట్ సెక్రెటరీ లు చెవుల శీను, ఎర్రంశెట్టి సాయి, కొల్లూరు శ్రీనివాస్, సురేష్, మీసాల మహేందర్, తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### బడుగు బలహీన వర్గాల కోసం

## అహర్నిశలు పాటుపడిన మహనీయుడు బాపూజీ

### - బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం ముందుగల బాపూజీ విగ్రహానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావులు బాపు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు, వారు స్వాతంత్ర్య ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రత్యేక పాత్ర పోషించారని అన్నారు. పౌరహక్కుల ఉద్యమ సత్యాగ్రహంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో, వందేమాతరం ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర్య కాంక్షను ముందుకు నడిపారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆబిడ్స్ పోస్టాఫీసుపై, కోఠీలో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీపై జాతీయ జెండా ఎగురవేసి సంచలనం సృష్టించారని అన్నారు. వారి ఉద్యమ స్ఫూర్తిని భావి తరాలకు తెలియజేయాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ, గౌడ్, ఆడెపు సుధాకర్, ముత్యం రెడ్డి, అల్లం భాస్కర్,బిట్లింగ్ నవీన్, జల్దరమన, చిలుక రమణ పద్మశాలి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

